# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జనవరి : 04 శనివారం సంపుటి : 29 సంచిక : 04






2లో

## బుర్రి కాటమయ్య కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యేలు

## విజయవాడలో రేపు ఐదు లక్షల మందితో

# హైందవ శంఖారావం

- విశాఖ నుంచి వేల సంఖ్యలో తరలి వెళ్ళనున్న హిందూ బంధువులు
- ప్రత్యేక రైళ్లు ,ప్రత్యేక బస్సులు, సొంత వాహనాలతో ప్రయాణం

(అగ్ని ప్రతినిధి విశాఖపట్నం):

ప్రభుత్వ ఆధీనం నుంచి దేవాలయాలను, హిందూ ధార్మిక సంస్థలను విముక్తి చేయాలనే విశ్వహిందూ పరిషత్ పిలుపు తో జనవరి 5న విజయవాడ లో నిర్వహించనున్న హైందవ శంఖారావం సభకు విశాఖ నుంచి వేల సంఖ్యలో జనం హాజరుకానున్నారు.విశాఖ నుంచీ ఈ హైందవ శంఖారావం భారీ బహిరంగ సభకు 82 బస్సులు,వందల కార్లు,3 స్పెషల్ ట్రైన్స్ సాదారణ ట్రైన్స్ ద్వారా వేల మంది వెళుతున్నారు. ఇందు కోసం విశాఖ నగరం నలుమూలల గత నెల రోజులుగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు సభలో ర్యాలీలు జరిగాయి. ప్రజా ప్రతినిధులతో పాటు అన్ని పార్టీల రాజకీయ నాయకులను ఈ సభకు ఇప్పటికే ఆహ్వానించారు.విశ్వహిందూ పరిషత్ దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం విజయవాడకు సమీపంలోని గన్నవరం కేసనపల్లి వద్ద ఐదు లక్షల మందికి పైగా జనంతో జరగనుంది. ప్రభుత్వ నియంత్రణ నుండి హిందూ దేవాలయాలను విడిపించడానికి విశ్వ హిందూ పరిషత్ దేశవ్యాప్తంగా ప్రజామేల్కొలుపు ప్రచారాన్ని ప్రకటించింది.హిందూ సమాజం పట్ల వివక్ష చూపుతున్నందున ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, దేవాలయాల నియంత్రణ, నిర్వహణ, రోజువారీ పనుల నుండి తప్పుకోవాలని డిమాండ్ తో ఈ కార్యక్రమం జరుగుతుంది.గౌరవనీయ సంత్ సమాజ్, హిందూ సమాజంలోని ప్రముఖుల నాయకత్వంలో జనవరి 5 న జరిగే కార్యక్రమం తో దేశవ్యాప్త ప్రజా చైతన్య ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఆ రోజు హిందూ ఆలయాల విముక్తి కోసం భారత్ ప్రచారానికి ప్రత్యేకంగా పిలుపు ఇవ్వడం జరుగుతుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హిందూ వ్యతిరేక కార్యకలాపాలకు స్వస్తి పలికి.. దేవాలయాలను ఒకదాని తర్వాత మరొకటి హిందూ సమాజానికి కాకుండా అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించడం విచారకరం. భారత రాజ్యాంగంలోని 12, 25, 26 అధికరణలను విస్మరించారు.ఏ మసీదు,చర్చి వారి ఆధీనంలో లేనప్పుడు, హిందువులపై ఈ వివక్ష ఎందుకు? అనేక హైకోర్టులు, సుప్రీంకోర్టు స్పష్టమైన సూచనలు ఇచ్చినప్పటికీ, ప్రభుత్వాలు దేవాలయాల నిర్వహణ, ఆస్తులను హిందువులకు హిందూ ధార్మిక సంస్థలకు అప్పగించకుండా ఆక్రమించాయి. లొంగదీసుకుంటూనే ఉన్నాయి.దేవాలయాల నిర్వహణ , నియంత్రణ పనులను ఇప్పుడు హిందూ సమాజంలోని అంకితభావం, సమర్థులైన వ్యక్తులకు అప్పగించాలని ప్రధాన డిమాండ్ తో ఈ సభ జరగనుంది.ఈ డిమాండ్ సాధన కోసం సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాదులు, హైకోర్టుల రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తులు,సంత్ సమాజ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలతో కూడిన థింక్ ట్యాంక్‌ను ఏర్పాటు అయింది. దేవాలయాల నిర్వహణకు సంబంధించిన ప్రోటోకాల్‌లు, దానికి సంబంధించిన ఎలాంటి వివాదాలనైనా పరిష్కరించడానికి కసరత్తు ఆరంభమైంది. ప్రభుత్వాలు దేవాలయాలను

2లో

## జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ బాండ్లను పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్న




(అగ్ని ప్రతినిధి,నర్సీపట్నం)

జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్ ) నర్సీపట్నం శాఖ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులకు రూ.10 లక్షల ప్రమాద బీమా చేయించారు. శుక్రవారం స్పీకర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రమాద బీమా బాండ్లను జర్నలిస్టులకు అందజేశారు.ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, జాప్ యూనియన్ సభ్యులకు రూ.10 లక్షల ప్రమాద బీమా చేయించడం ద్వారా ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ఎవరికీ ప్రమాదంజరగకూడదని కోరుకుంటామని, అనుకోకుండా ప్రమాదాలు జరిగినప్పుడు ఆ కుటుంబానికి ప్రమాద భీమా ఎంతో తోడ్పాటు అందిస్తుందన్నారు. ఎంత అభివృద్ధి జరిగినా ఒకరిద్దరి నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని, ప్రమాదంలో మరణించిన ఆ వ్యక్తి కుటుంబానికి ప్రమాద భీమా ఆదరణ ఇస్తుందన్నారు. ప్రస్తుత కాలంలో ఆసుపత్రికి వెళితే లక్షల్లో బిల్లులు వేస్తున్నారని, ఇటువంటి ఇన్సూరెన్స్ ల ద్వారా బాధితుడికి ఎంతోకొంత వెసులుబాటు కలుగుతుందన్నారు.

2లో

## బైకుల ను ఢీ కొట్టిన స్కూల్ బస్సు




2లో

## బుర్రి కాటమయ్య కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యేలు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 03): పట్టణానికి చెందిన 14వ వార్డ్ కౌన్సిలర్ బుర్రి ఎల్లమ్మ భర్త బుర్రి కాటమయ్య ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు తుది శ్వాస విడిచారు. చెన్నరాయునిపల్లి గ్రామంలోని నివాసం వద్ద మాజీ శాసనసభ్యులు,పెద్దాయన కె.పి కొండారెడ్డి మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త అన్నా రాంబాబు లు శుక్రవారం బుర్రి కాటమయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. చిన్న వయసులోనే మనల్ని వీడి పోవడం విచారకరం అని అన్నా రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. మరో మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి,కాటమయ్య కుటుంబ సభ్యులతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని ఆవేదన చెందారు. బుర్రి కాటమయ్య కు వైయస్సార్ కాంగ్రెసుపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నివాళి అర్పించారు.

### విజయవాడలో రేపు ఐదు లక్షల మందితో

## హైందవ శంఖారావం

మొదటి పేజి తరువాయి

తిరిగి సమాజానికి ఎప్పుడు అప్పగిస్తాయో? దానికి ఏ ప్రోటోకాల్‌లు ఉంటాయి? ఏ నిబంధనల ప్రకారం ఉంటాయి? అనే విషయం పై పని చేస్తున్నాము. అందుకే రాజ్యాంగ పదవుల్లో ఉన్న కొందరు వ్యక్తులు గౌరవనీయమైన ధర్మాచార్యులు, రిటైర్డ్ న్యాయమూర్తులు, రిటైర్డ్ ప్రభుత్వ అధికారులతో పాటు హిందూ గ్రంధాలు, ఆగమ శాస్త్రాలు, ఆచార వ్యవహారాలలో నిపుణులైన సమాజంలోని ఇతర ప్రముఖులతో కూడిన ధార్మిక మండలిని రాష్ట్ర స్థాయిలలో ఏర్పాటు చేయాలి. ఈ రాష్ట్ర స్థాయి కౌన్సిల్‌లుజిల్లా స్థాయి కౌన్సిల్‌లను ఎన్నుకుంటాయి, అవి స్థానిక దేవాలయాల ధర్మకర్తలను ఎన్నుకుంటాయి,ఇందులో షెడ్యూల్డ్ కులాలు మరియు తెగలతో పాటు సమాజంలోని వివిధ వర్గాలు పాల్గొంటాయి. వివాదాల పరిష్కారానికి ప్రక్రియను నిర్ణయించాలి. ఇటీవల విశ్వహిందూ పరిషత్ నేతలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలుసుకుని, అటువంటి ప్రతిపాదిత చట్టం యొక్క ముసాయిదాను ఆయన పరిశీలన కోసం అందజేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి హైందవ శంఖారావం అవసరాన్ని వివరించారు.ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు , వివిధ రాజకీయ పార్టీలతో కూడా ఇదే విధమైన చర్చలను విశ్వహిందూ పరిషత్ ప్రారంభించింది. అంతకు ముందు, సెప్టెంబర్ 30, 2024 న వీ హెచ్ పీ దేశంలోని అన్ని రాష్ట్రాల గౌరవనీయ గవర్నర్‌లకు మెమోరాండం సమర్పించింది. దేవాలయాల నిర్వహణ నుండి వైదొలగాలని వారి ద్వారా ప్రభుత్వాలను అభ్యర్థించింది. దేవాలయాల విముక్తికి, హిందూ సమాజం మేల్కొల్పడానికి ఈ ఆలయాల చర, స్థిరాస్తులను కాపాడేందుకు, వాటిని హిందూ సమాజ సేవకు, ధర్మ ప్రచారానికి సక్రమంగా వినియోగించు కోవడానికి ఈ అఖిల భారత జాగరణ అభియాన్ ప్రారంభించింది. దేవాలయాలను హిందూ సమాజానికి అప్పగించే ముందు దేవాలయాలు దేవాదాయ శాఖలలో పనిచేసే హిందువేతరులందరినీ తొలగించాలని,హిందూ సంప్రదాయాలను విశ్వాసంతో ఆచరించేవారిని మాత్రమే భగవంతుని పూజలు,నైవేద్యాలు, సేవలో ఉపయోగించాలని, ట్రస్ట్ బోర్డులు, దేవాలయాల నిర్వహణలో ఏ రాజకీయ పార్టీతో సంబంధం ఉన్న వారిని, రాజకీయ నాయకులను లేదా వ్యక్తిని నియమించకూడదన్న డిమాండ్ల తో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. అంతేగాక దేవాలయాల లోపల, వెలుపల హిందువులకు మాత్రమే దుకాణాలు ఉండాలని, హిందువులు కానివారు చేసిన అన్ని ఆక్రమణలు ,నిర్మాణాలను తొలగించాలని, ఆలయ భూములలో అన్ని ఆక్రమణలు , అక్రమ నిర్మాణాలను తొలగించాలని, దేవాలయాల ఆదాయాన్ని హిందూ ధర్మ ప్రచారానికి, సమాజ సేవకు, సంబంధిత అంశాలకు మాత్రమే ఖర్చు చేయాలి తప్ప ప్రభుత్వ పనులకు ఖర్చు చేయకూడదన్న డిమాండ్ల తో హైందవ శంఖారావం కన్వీనర్ అన్నే బాబ్జి,విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు ఆచార్య కందర్ప విశ్వనాథ్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

## జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ బాండ్లను పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్న

మొదటి పేజి తరువాయి

ఇటువంటి కార్యక్రమం చేపట్టిన జాప్ యూనియన్ కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిచెందిన నేపథ్యంలో జనవరి 1న న్యూ ఇయర్స్ డే సెలబ్రేషన్స్ రద్దు చేసుకున్నానని, సంతాప దినాలు ముగిసినందున జర్నలిస్టులకు ఆయన ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాప్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యలమంచిలి వేణు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోసూరి రామకృష్ణ, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జీ టీ వీ ఎస్ ఆర్ కే రాజు , ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు జెట్టి శంకర్, ఉపాధ్యక్షుడు బీజా రామ్ కుమార్, పూర్వపు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పులిగా మురళి పాల్గొన్నారు.

## బైకుల ను ఢీ కొట్టిన స్కూల్ బస్సు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 03): మార్కాపురం పెద్దనాగులవరం రోడ్డు లోని మీనా మసీదు వద్ద శుక్రవారం రోడ్ ప్రమాదం జరిగింది. వేగంతో రివర్స్ చేస్తూ కమల స్కూల్ బస్సు మూడు బైకులను డి కొట్టింది.ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులకు గాయాలవగా క్షతగాత్రులను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. బస్సు వెనుక టైర్లు బైక్ లపై ఎక్కడంతో మూడు బైకులు ధ్వంస మయ్యాయి. బస్సు ను, బస్సులో ఉన్న విద్యార్థులను వదిలి డ్రైవర్ పరార్ అయ్యాడు. పట్టణ పోలీసులుకేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్ టి యు డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ



అగ్ని న్యూస్,తర్లుపాడు (జనవరి 03):

నూతన సంవత్సరం పురస్కరించు కొని 2025 సంవత్సరం క్యాలెండర్,డైరీ ని కలుజువ్వలపాడు కాంప్లెక్స్ చైర్మన్ , జడ్ పి హైస్కూల్ హెడ్మాస్టర్ చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ టి యు మండల అధ్యక్షులు కశ్శెట్టి జగన్ బాబు, కోశాధికారి అంజనీ కుమార్, ఉపాధ్యక్షులు బండి రాజా రమేష్, చినమనగొండ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు గరికపాటి ఆదినారాయణ, రంగయ్య , నంద్యాల కాశయ్య, సురేంద్ర లు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్ పంపిణి



అగ్ని న్యూస్,తర్లుపాడు (జనవరి 03):

మండల ఎస్ టి యు ఆధ్వర్యం లో కలుజువ్వలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలుజువ్వలపాడు కాంప్లెక్స్ చైర్మన్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఎస్ టి యు మండల అధ్యక్షులు కశ్శెట్టి జగన్ బాబు, ఉపాధ్యక్షులు బండి రాజా రమేష్, చినమనగొండ శ్రీనివాసులు, కోశాధికారి సాధు అంజనికుమార్, ఉపాధ్యాయులు గరికపాటి ఆదినారాయణ, బి రంగయ్య, నంద్యాల కాశయ్య, ఎస్ వి సురేంద్ర, విజయకుమార్ పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పాఠశాలకు కుర్చీల బహుకరణ



అగ్ని న్యూస్,తర్లుపాడు (జనవరి 03):

మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామం లో గల ఎంపీయూపి పాఠశాలలో భగత్ సింగ్ యూత్ 15 కుర్చీలను పాఠశాల ఉపాధ్యాయులు ధనలక్ష్మి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో భగత్సింగ్ యూత్ చీకటి కాశీ ,రవి అక్కలి, చీకటి శివా,అక్కలి సురేష్, మంచ రామ్,బాలు,గడ్డం నారాయణఅక్కలి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 03):

భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మార్కాపురం బీసీ భవన్ లో నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం అధ్యక్షులు గోసు సుబ్బారావు యాదవ్ మాట్లాడుతూ మహిళా వికాసం కోసం తన సతీమణి సావిత్రిబాయి పూలేను విద్యాభ్యాసం చేయించి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా చేసినటువంటి జ్యోతి బాపూలే ఆశయాల మేరకు ఈ దేశంలో అనేకమంది మహిళలు విద్యాభ్యాసాన్ని అందుకున్నటువంటి పరిస్థితిని వారు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా జరిగినటువంటి కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ నాగపూర్ మహానగరంలో మహిళా విద్యాభ్యాసం కోసం 11 పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలను ఎక్కువ శాతం మందిని విద్యావంతురాలిగ చేసినటువంటి ఘనత కలిగిన సావిత్రిబాయి పూలే అత్యంత పూజ్యనీయులని కొనియాడారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు ఇల్లూరి రంగస్వామి గౌడ్ మాట్లాడుతూ దేశంలో మహిళలు ఎంతో ఉన్నతమైన స్థానంలో చేరి ఉన్నత విద్యాభ్యాసం చేసి పెద్ద పెద్ద ఉద్యోగాల్లో ఉన్నారంటే దానికి కారణం 18 వ శతకంలో సావిత్రిబాయి పూలే చేసినటువంటి కృషి అని తెలియజేశారు.సావిత్రిబాయి పూలే కు నివాళులర్పించిన వారిలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు టిపి వెంకటేశ్వర్లు, గౌడ సంఘం అధ్యక్షులు గజ్జ రమణ గౌడ్,నాగార్జున గౌడ్, రాంబాబు ముదిరాజ్ కే శివప్రకాష్,నాగం రామకృష్ణ యాదవ్,నాగం వెంకటేష్యాదవ్ పాల్గొన్నారు




## ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్,సెమి స్కిల్డ్ వేతనాలు చెల్లించాలి

### - మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 03): మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక మార్కాపురం పురపాలక సంఘ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపాలిల్ కమిషనర్ కు వినతి పత్రం అందించడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డి కె యం రఫీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న123 నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీలలో ఇంజనీరింగ్ విభాగాలైన మంచినీటి నిర్వహణ, వీధి దీపాలు, నిర్వహణ, టౌన్ ప్లానింగ్ నిర్వహణ, ఫిట్టర్స్, మెకానిక్స్, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీసు నిర్వహణ, బిల్ కలెక్టర్స్, సూపర్వైజర్స్, వాచ్మెన్, తదితర విభాగాలకు చెందిన సుమారు 13000 మంది కార్మికులు 20 నుండి 25 ఏళ్లుగా ప్రజలకు ప్రభుత్వం తరపున సేవలందిస్తున్నారని వీరికి 2018 సంవత్సరం వరకు పారిశుద్ధ్య కార్మికులతో పాటు సమానంగా జీతాలు చెల్లించారని ప్రస్తుతం పారిశుద్ధ్య కార్మికుల కంటే తక్కువ వేతనాలు చెల్లించడం సరైనది కాదని రాత్రింబగలు, ఎండ వానలను లెక్కచేయక ప్రమాదకర పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 36 తేదీ 2024 మార్చి 1 ప్రకారం వేతనాలు పెంచాలని, నిత్యం ప్రమాదకర పరిస్థితులలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రిస్కు అలవెన్స్ చెల్లించాలని, పనిచేసేందుకు అవసరమైన పనిముట్లు,కిట్లు, యూనిఫారం అందించాలని, అదనపు పనులు కేటాయించినప్పుడు టీఏ,డీఏలు చెల్లించాలని, కాంట్రాక్ట్ వర్కర్స్ రెగ్యులైజేషన్ అండ్ యాక్ట్ 1970 ప్రకారం శాశ్వత స్వభావం కలిగి అత్యంత ప్రమాదకర విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే సుబ్బరాయుడు,జి హరి, ఎస్ కే ఇమాంసా, ఏం చెన్నకేశవులు పి శ్రీను, ఆరెపల్లి రమణ, కనకయ్య, శేశిరెడ్డి, ఎన్ శ్రీను, ఎం అల్లూరయ్య, రషీద్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గోరుగుంతల పాడు లో రెవిన్యూ సదస్సు



అగ్ని న్యూస్,తర్లుపాడు (జనవరి 03): మండలంలోని గోరుగుంతల పాడు గ్రామంలో తహసీల్దార్ యు. విజయ భాస్కర్ అధ్యక్షతన శుక్రవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. రెవిన్యూ సదస్సు కు విచ్చేసిన తహసీల్దార్ కు గోరుగుంతల పాడు టిడిపి నాయకులు మూల బాలవెంకటేశ్వరరెడ్డి శాలువాతో పుష్పగుచ్చం తో సాదర స్వాగతం పలికారు. అనంతరం తహసీల్దార్ ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం గోరుగుంతల పాడు ఎస్ సి కాలనీ ని సందర్శించారు.ప్రభుత్వం ఇచ్చిన హౌసింగ్ లేయవుట్లకు రహదారి సమస్య ఉంటే సత్వరమే సమస్య పరిష్కారం చూపెందుకు లే అవుట్లేట్ ను సందర్శించి ఇల్లు నిర్మాణం చేసుకునే వారిని విచారించి రహదారి చూపించారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, పి గోపినాధ్, ఈఓ ఈదుల చెన్నకేశవ రెడ్డి,వీఆర్ఓ ఆదినారాయణ, రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వీ ఆర్ ఏ లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 03): 108 వసంతాల సుదీర్ఘ ఘన చరిత్ర కలిగినటువంటి విద్యా వనంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖిధికారిని కె.శర్వాణీ పాల్గొని మాట్లాడుతూ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకను మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం గర్వకారణమని... తల్లిగా ఉపాధ్యాయినిగా మహిళ తను ఒక నిర్మాణాత్మక వైఖరితో విద్యార్థులను అత్యున్నతంగా తీర్చిదిద్దగలుగుతుందని... ఉపాధ్యాయినులను సన్మానించడం అంటే అది మనల్ని మనం సన్మానించు కోవడం, గౌరవించు కోవడం, ఉన్నత సమాజాన్ని ఏర్పాటు చేసుకోవడం అని అన్నారు.. ఉపాధ్యాయినులు అటు గృహిణిగా ఇటు గురువుగా ద్విపాత్రాభినయం చేస్తూ విలువలు కలిగిన సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తుందని అట్టి మహిళ ను గౌరవించే సాంప్రదాయం భారతీయ సంస్కృతిలో ఉందని అలాంటి అవకాశం కల్పించిన సావిత్రి పూలే సేవలను కొనియాడారు.పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ డి బాలయ్య ..పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యూటీషియన్ కోర్సు శిక్షణ

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 03):

సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40 రోజులు అమ్మాయిలకు ఎంతో ఉపయోగపడే బ్యూటీషియన్ క్లాస్ నిర్వహించటం జరిగింది. షేక్ గౌషియా ఎంతో ఓపిక గా పిల్లలకు ఫేషియల్, మేకప్, మెహందీ, హెయిర్ కటింగ్స్,హెయిర్ స్టయిల్స్ మొత్తం 30 రకాలు పైనే నేర్పించారు. ఇదే విద్య బయట నేర్పిస్తే సుమారుగా 50 వేల పై మాటే అని సహృదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు కొల్లి విజయలక్ష్మీ తెలిపారు. సహకరించిన ప్రిన్సిపాల్ గాయిత్రి కి,కాలేజీ యాజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## ఆదర్శవంతంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం : (జనవరి 03): మండలంలోని జడ్ పి హెచ్ యస్ వై పాలెం లో యం ఈ ఓ ఆంజనేయులు అధ్యక్షతన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి.ఈ కార్యక్రమానికి యంఇఓ లు ఆంజనేయులు,మల్లూనాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరై మహిళా ఉత్తమ ఉపాధ్యాయులను శుభాకాంక్షలతో అభినందించారు. యంఇఓ 1 ఆంజనేయులు మాట్లాడుతూ సావిత్రీ బాయి పూలే ఎందరి జీవితాలనో తీర్చిదిద్దిన విద్యా శిఖామణి అనీ,ఎన్నో కష్టనష్టాలకోర్చి ఎందరికో ఆదర్శవంతమైనదనీ కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అనీ ,ఆధునిక విద్య ద్వారా స్త్రీ ఉద్ధరించబడుతుందని నమ్మి ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసి ఎందరినో విద్యావంతులుగా తీర్చిదిద్దిన సావిత్రి బాయి పూలే ఆదర్శనీయమని కొనియాడారు. గత సంవత్సరాలల్లో తక్కువ సెలవులు వాడుకొని పాఠశాలలలో ఎక్కువగా పనిచేసినవారిని సత్కరించడం జరిగిందని, ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తూ అందరికి ఆదర్శవంతంగా నిలిచిన మహిళా టీచర్ల ను అభినందించి సత్కరించడం జరిగిందని తెలిపారు.యఇఓ 2 మల్లూనాయక్ మాట్లాడుతూ భావితరాలకు చక్కని మార్గదర్శియనీ , ఆకాలంలో సమాజంలో నెలకొన్న రుగ్మతలను సమూలంగా తొలగించాలంటే విద్యయే దిక్కని అందరినీ విద్యావంతులుగా తీర్చిదిద్దుటకు తన భర్తతో కలసి పాఠశాలలు ఏర్పాటు చేసి ఆదర్శనీయంగా నిలిచారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిచ్చారావు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే సిద్ధాంతాలు , పోరాటాల కారణంగానే నేడు ప్రతీ బాలికా చదువుకోగలుగుతుందన్నారు. 1848 జనవరి 1 వ తేదీన పూణె లో తొలి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసిన తొలి ఉపాధ్యాయురాలనీ ఆమెను కీర్తించారు.ఈ కార్యక్రమంలో ముందుగా యం ఇ ఓ లు సావిత్రీ బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలో ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తూ తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తూ అందరికి ఆదర్శవంతంగా నిలిచిన మహిళా ఉపాధ్యాయులను పూలదండ , శాలువా లతో సన్మానించి అభినందించారు.సన్మాన గ్రహీతలు పద్మావతి వై పాలెం ఎస్టీ స్కూలు,గీతాంజలి సర్వయపాలెం, సి హెచ్ రాధ మొగుళ్ళ పల్లి(ఎస్సి), మల్లీశ్వరి తిరుమల గిరికాలని, అనితకె జి బి వీ , వై పాలెం, జ్యోతి ఏ పి టి డబ్లూ ఆర్ ఎస్ పి టి జి విజయ బాయి మిని గురుకులం. వీరందరూ వారి పిల్లలను తమ పాఠశాలలోనే చదివిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచారనీ , వీరికి వృత్తిపై వున్న గౌరవం , అంకిత భావం అందరికీ ఆదర్శం కావాలన్నారు.మండలం లోని జడ్ పి హెచ్ యస్, వై పాలెం, వీరభద్రాపురం ,యంపిపియస్ పాలెం బీసీ, ఎస్టీ వీరభద్రాపురం మెయిన్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను పూలదండా శాలువాలతో సత్కరించారు.మండలంలోని అన్ని పాఠశాలల వారు మహిళా ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి మహిళ టీచర్ల ను ఎంతో అభిమానంతో సత్కరించి గౌరవించటం హర్షనీయమని యంఇఓలు పాఠశాలల సిబ్బందిని అభినందించారు.

## శానిటరీ న్యాప్కిన్ లు పంపిణీ







అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 03):
జనక్రాంతి ట్రస్ట్,విజయవాడ వారి ఆధ్వర్యంలో మార్కాపురం రెడ్డి మహిళా కళాశాలలో సుమారుగా 250 మంది పిల్లలకు వనితా క్లబ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం శానిటరీ న్యాప్కిన్ లు పంపిణీ చేసారు.ముఖ్యంగా ఆడపిల్లలకు వచ్చే గర్భాశయ క్యాన్సర్ల గురించి, వాటి జాగ్రత్తలు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమం లో కొల్లి విజయలక్ష్మీ, వనితాక్లబ్ ప్రెసిడెంట్ పి.ధనలక్ష్మి, సెక్రటరీ కళ్యాణి, సభ్యులు రమ, కాలేజీ యాజమాన్యం పాల్గొన్నారు.

# రౌతుపల్లి లో పాలం పిలుస్తుంది కార్యక్రమం



అగ్ని న్యూస్,కొమరోలు (జనవరి 03):

మండలంలోని రౌతుపల్లి గ్రామంలోని మిరప పంటను శుక్రవారం ఉద్యాన శాఖ అధికారిని విష్ణు ప్రియ పరిశీలించారు. మిరప పంట లో తామర పురుగు, తెల్ల దోమ ఎక్కువ ఉన్నట్లు తెలిపారు. పురుగుల నివారణ కోసం పొలంలో ఎకరాకు 30 నుంచి 40 బులుగు, పసుపు రంగు జిగురు అట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వీటి నివారణ కోసం పిప్రోనిల్ లేదా స్పైనోసాడ్ లను పిచికారి చేయాలని సూచించారు. అలాగే శిలింద్రాల వల్ల వచ్చే ఆకు మచ్చ, కాయ మచ్చులు తగ్గించడం కోసం యం45 ను పిచికారి చేయాలని సూచించారు. కాయ కుళ్ళు వ్యాప్తి చెందకుండా 1మి లీ ప్రోపికోనాజిల్ లేదా 0.5 మి లీ డైఫెన్ కొనజోల్ లేదా 2.5 జి యం సాఫ్ మందులను లీటర్ నీటిలో కలిపి ఒకటి మార్చి ఒకటి వారం రోజుల వ్యవధి లో పిచికారి చేయాలి అని సూచించారు.సూక్ష్మ పోషకాలు అందించడం కోసం ఫార్ములా 6 లీటరుకు ఐదు గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే మల్టీ కే, 19:19:19 లను మొక్కలకు పిచికారి చేయాలని సూచించారు. మిరప పంటలో బొబ్బర తెగులు ను నియంత్రించడానికి సమీకృత తెగులు నిర్వహణ చేపట్టాలి అని సూచించారు.తాలు కాయలు రాకుండా నాటివో లేదా హెక్సకొనెజాల్ మందులను పిచికారి చేయాలి అని సూచించారు.ఈ కార్యక్రమం లో , రైతు సేవ కేంద్ర సిబ్బంది హనుమంతు రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 03):

ఎంపీపీ బీసీ స్కూల్ నందు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రి బాయి పూలే 164 వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలం విద్యాశాఖ అధికారులు పిఆంజనేయులు, ఎంఈఓ2 మల్లు నాయక్ హాజరయ్యారు. బీసీ స్కూల్ హెడ్మాస్టర్, సమన్వయ కమిటీ చైర్మన్ జిడ్డు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు యాపర్తి వీరయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బట్టపోతుల వెంకటేశ్వర్లు,జిల్లా ఉపాధ్యక్షులు ఎడవల్లి రామయ్య, మండలం గౌరవ అధ్యక్షులు బంగ్లా సుబ్బయ్య,అధ్యక్షులు పండ్ల బ్రహ్మయ్య, అధికార ప్రతినిధి ముటుకూరి వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు టి సిహెచ్ చెన్నయ్య, ఆర్ల గోపాలకృష్ణ, సత్యనారాయణ ఆచారి, ఉపాధ్యాయులు రత్నయ్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు గూడ మహేశ్వరిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్లో పిల్లలందరికీ నోట్ బుక్స్ పెన్నులు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.



## పోలీసు స్టేషన్ లో సావిత్రి భాయి పూలే జయంతి



అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 03) :

మార్కాపురం లోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో మహాత్మ జ్యోతి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ఎస్ఐలు సైదు బాబు, డా.రాజ మోహన్ రావు, రూరల్ ఎస్ఐ అంకమ్మరావు, ట్రాఫిక్ ఎస్ఐ అహరోను,సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సావిత్రి భాయి తొలి మహిళా ఉపాధ్యాయులు గా సాధించిన విజయాలు వివరించారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




అగ్ని న్యూస్ , మార్కాపురం (జనవరి 03 ) :

ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు మార్కాపురం నియోజకవర్గం సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయం లో ఎస్.కె ఎం బాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆల్ ఇండియా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులు, స్టాండ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆటో స్టాండ్ లకు ప్రభుత్వమే స్థలం చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. చలానాల పేరుతో కార్మికుల నుండి అధిక మొత్తాలను వసూలు చేసే విధానం మానుకోవాలని అన్నారు. వ్యవసాయ రంగం తర్వాత రవాణా రంగంలోనే ఎక్కువ మంది కార్మికులు ఉపాధిని కలిగి ఉన్నారు అన్నారు. అలాంటిది ప్రభుత్వం ఆటో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు ద్వారా రవాణా రంగ కార్మికుల్ని ఆదుకోవాలని, పిఎఫ్,ఈఎస్ఐ ప్రమాద బీమాను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ ఆటో కార్మికులకుస్టాండ్ లేక ఆటో బాడుగలు దొరక్క ఆటో కోసం తీసుకున్న ఫైనాన్స్ నెల వారికి కిస్తీలు కట్టలేక వారి కుటుంబ జీవనం చాలా కష్టంగా ఉందని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రభుత్వమే ఆటో కొనుగోలుకు రుణం ఇవ్వాలని అన్నారు. ఆటో కార్మికులకు స్టాండ్ చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే,బాధ్యతను మరిచి కార్మికులపై బెదిరింపులు, డ్రైవర్ల పై వివక్ష చూపిస్తున్నారని ఇటువంటి చర్యలు మానుకోవాలని లేనిపక్షంలో రాబోయే కాలంలో కార్మికుల ఐక్యంగా ఉద్యమం చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ అధ్యక్ష, కార్యదర్శిలు, కే సుబ్బరాయుడు, పందిటి రూబేన్ మండల నాయకులు జే నాగరాజు, నారాయణరెడ్డి, నాగూర్ వలి, హారున్ తదితర ఆటో కార్మికులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవం



అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 03):

వాసవి క్లబ్ మార్కాపురం  నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వాసవి క్లబ్ మార్కాపురం నూతన కమిటీ ప్రెసిడెంట్ గా గాజులపల్లి ఆంజనేయ ప్రసాద్ , సెక్రటరీగా పాదర్తి హరిబాబు, ట్రెజరర్ గా సూరె శ్రీకాంత్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమము వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 207ఎ జిల్లా సెక్రటరీ సూరె సురేంద్ర  ఆద్వర్యంలో అధికారికంగా ఎన్నుకోవడం జరిగింది.

# పోలీసు స్టేషన్ ఆవరణలో టు టౌన్ ఎస్ఐ జన్మదిన వేడుకలు



అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 03) :

మార్కాపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో టూ టౌన్ ఎస్సై డా. రాజమోహన్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ఆవరణలో,సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ లు సైదు బాబు, అంకమ్మరావు, అహరోను, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పంతులు
మెన్స్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం



# శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి హుండీ లెక్కింపు



అగ్ని న్యూస్, మార్కాపురం ( జనవరి 03) :

పట్టణ ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో శుక్రవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. భక్తులు నుండి స్వామి వారికి హుండీలో మూడు నెలల రాబడి. 5,85,374.00 రూపాయలు వచ్చింది అని ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారు శ్రీనివాసరెడ్డి తెలిపారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)